
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 జనవరి 2023
5
తిరుపతి



రేపు డయల్ యువర్ ఈవో

తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం జనవరి 13వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డితో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.



'జగనన్న తోడు' జమ : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చిరు వ్యాపారుల ఆర్థిక స్వావలంబన కోసం, నడ్డి విరిచే వడ్డీలకు చెల్లుచీటీ చెబుతూ చిరు వ్యాపారులకు అండగా నిలబడాలన్న సదుద్దేశంతో.. బుధవారం ఉదయం ఆరవ విడతగా జగనన్న తోడు పథకం ద్వారా చిరు వ్యాపారులకు రూ.10వేల వరకు వడ్డీలేని రుణం కల్పిస్తూ , పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున, గత 6 నెలలకు సంబంధించిన రూ.15.17 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డి జమ చేశారు. తిరుపతి జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణ రెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, పిడి డి ఆర్ డి ఎ, మెప్మా అధికారులు, మహిళా లబ్ధిదారు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల మీద, వీధుల్లో తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు అమ్ముకుని జీవించేవారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, గంపలు, బుట్టలలో వస్తువులు అమ్మేవారు, సైకిల్, మోటారు సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసేవారితో పాటు, సంప్రదాయ చేతివత్తుల కళాకారులు, ఇత్తడి పని చేసేవాళ్లు, బొబ్బిలి వీణ, లేస్ వర్క్స్, కలంకారీ, తోలుబొమ్మలు, కుమ్మరి తదితర వత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ ఈ జగనన్న తోడు పథకం ఒక వరం అని తెలిపారు. జిల్లాలో డి.ఆర్.డి.ఏ ద్వారా గ్రామీణ, మెప్మా ద్వారా పట్టణ ప్రాంతాల చిరు వ్యాపారులకు ఐదవ విడత జగనన్న తోడు నందు జిల్లాలో 14544 మందికి రూ.10 వేల చొప్పున బ్యాంకుల ద్వారా సుమారు రూ.14.54 కోట్ల రుణాలు ఇచ్చామని, ఆరో విడతలో తీసుకున్న రుణాలు రూ. 34.24 కోట్లకు గాను జిల్లాలో 34,243 మంది చిరు వ్యాపారులకు సుమారు రూ. 78.67 కోట్ల వడ్డీ రీఇంబర్స్మెంట్ లబ్ది జరిగిందని అన్నారు. ఇప్పటికీ అర్హత కలిగి లబ్ది చేకూరని వారు వుంటే సచివాలయం లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంతో కలిసి కలెక్టర్ 34,243 మందికి చెందిన సుమారు రూ. 78.67 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పథక సంచాలకులు జ్యోతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, ఏపీడీ మేనేజర్ పట్టాభి పాల్గొన్నారు.

పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా 'శ్రీసిటీ'

రిపబ్లిక్ ఆఫ్ కొరియా డిప్యూటీ కౌన్సిల్ జనరల్ ప్రశంస

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, వరదయ్యపాళెం

చెన్నైలోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా డిప్యూటీ కాన్సిల్ జనరల్ వోంజే బుధవారం శ్రీసిటీని సందర్శించారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబార కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న లాభాపేక్ష లేని సంస్థ అయిన చెన్నైలోని కొరియా ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ (కొట్రా) కు చెందిన సర్టిఫైడ్ కస్టమ్స్ అటార్నీ తైవాన్ కిమ్, జిహ్వాన్ లతో కలిసి ఆయన విచ్చేశారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి వివరించారు. ఇక్కడ వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందే ఆర్థిక ప్రోత్సాహకాలు, శ్రీసిటీలో పరిశ్రమ ఏర్పాటు




వలన చేకూరే ప్రయోజనాలను వారి దష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం ఎంతో బాగుందన్న వోంజే, ఇక్కడ పలు కొరియన్ కంపెనీలు ఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టే ఆసక్తి ఉన్న కొరియన్ కంపెనీలకు శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని తెలియచేస్తానన్నారు.

18న పోలీస్ కానిస్టేబుల్ నమూనా పరీక్ష

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ప్రముఖ విద్యావేత్త శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు నేతత్వంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18వ తేదీన కానిస్టేబుల్ నమూనా పరీక్షను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర వెల్లడించారు. బుధవారం



సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ పరీక్ష రాయడం వల్ల అభ్యర్థులకు విషయ పరిజ్ఞానం పెరగడానికి ఉపయోగపడుతుంది. పరీక్ష ఫీజు 100 రూపాయలని తెలిపారు. 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష జరగనుంది. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు-9491311169. గోడపత్రిక ఆవిష్కరణ చేసిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర, సురేష్, చరణ్, విశ్వనాథ్, సోము శేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

'మాండూస్' తుపాను నష్టపరిహారం ఏది?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఎం మాజీ ఎంపి మధు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'మాండూస్' తుపాను తిరుపతి జిల్లాను అతలాకుతలం చేసిందని, అయితే ఇంతవరకూ నష్టపరిహారం ఊసే లేదని సిపిఎం మాజీ ఎంపి పి.మధు అన్నారు. మొత్తం 500 కోట్లకు పైగా నష్టం వాటిల్లితే ఒక్కపైసా చెల్లించలేదన్నారు. వాకాడు, చిల్లకూరుల్లో తెల్ల ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. ప్రకృతి సంపదను వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కొల్లగొడుతున్నారని విమర్శించారు. సమస్యలన్నీ వదిలేసి ప్రతిపక్షాలు, ప్రజా, ఉద్యోగసంఘాల గొంతునొక్కేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా జీవో నంబర్ 1 తీసుకొచ్చిందన్నారు. తిరుపతి యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ చేసే తప్పులను ప్రశ్నిస్తే జీవో తీసుకొచ్చి నోరు మూయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో 70 రకాల పనులు చేసే అసంఘటితరంగ కార్మికులు 80లక్షలు పైగా ఉంటే వారికి నెలవారి కూలి రూ.6,200గా ఉందన్నారు. అదే పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో రూ.11,587గా ఉందన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడిలోనూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అందేలా చూడాలన్నారు. టిటిడి అటవీ కార్మికులు 800 రోజులుగా ఆందోళన చేస్తుంటే యాజమాన్యం, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఆసరాగా పునరావాస కేంద్రాలు

సెంట్రల్ ప్రిన్సిపల్ సెక్రటరీ అంజలి భరద్వా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి వారిని స్వయం కషితో ఎదిగేలా చేయడం కొరకు త్వరలో పునరావాస కేంద్రాలను నెలకొల్పడం జరుగుతుందని సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అంజలి భరద్వా తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరసాల వీధిలోని రాత్రి బస కేంద్రాన్ని బుధవారం సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అంజలి భరద్వా, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మీతో కలిసి పరిశీలించారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి రాత్రి బస కేంద్రం వివరాలను వారికి వివరించారు. ముఖ్యంగా నగరానికి ఇతర పనులపైన, పనులు వెతుక్కునేందుకు వచ్చే వారికి ఈ షెల్టర్లో ఆశ్రయం కల్పించడం జరుగుతున్నదని, ఈ కేంద్రంలో 50 పడకలు వున్నాయని, ఇక్కడ వుండేవారికి రెండు పూటలా ఆహారం



అందించడంతో బాటు వారికి అవసరమైన ప్రాథామిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామన్నారు. అంజలి భరద్వా మాట్లాడుతూ దేశంలో గుజరాత్ రాష్ట్రంలో ఒకటి, షిరిడిలో ఒకటి, తిరుపతిలో ఒకటి బిక్షగాళ్ళ కోసం ఒక పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బిక్షగాళ్ళ వివరాలను సర్వే చేసి వారిని ఏర్పాటు చేయబోవు కేంద్రంలోకి తీసుకొచ్చి వారిని స్వయం శక్తితో ఎదిగేలా చూడడం జరుగుతుందని, అందులో భాగంగానే తిరుపతిలోని రాత్రి బస కేంద్రం నిర్వహణను పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. రాత్రి బస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి వారి వివరాలను తెలుసుకొని వారికి మధ్యాహ్నం బోజనాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి చెంచెమ్మ, స్థానిక కార్పొరేటర్ బసవ గీత, మెప్మా సి.ఎం.ఎం రమణ, హెూప్ సంస్థ ప్రతినిధి, షెల్టర్ నిర్వహకురాలు గల్లా కవిత, డిఈ గోమతి, డాక్టర్ ఆశా, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య, మెప్మా సోముకుమార్, జయరామ్ పాల్గొన్నారు.

పిఎమ్ కిసాన్‌కు ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు, బిఎన్‌కండ్రిగ

పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఏటా మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం ఆరువేల రూపాయలు సహాయాన్ని నేరుగా రైతు ఖాతాల్లో జమచేస్తోంది. ఈడబ్బులు ఖాతాల్లో జమ కావాలంటే ఈకెవైసి తప్పనిసరి చేసింది. ఈనెల పదహైదోతేదీలోపల ఈకెవైసి పూర్తి చేసుకొన్న రైతులకు మాత్రమే జమౌతుంది. కావున రైతులు ఈసేవ, కామన్ సర్వీస్ సెంటర్, ఆర్బికె అసిస్టెంట్లు, సచివాలయంలో వేలిముద్రలు వేసి ఈకెవైసి పూర్తి చేసుకోవచ్చు. లేదా లింక్ ద్వారా ఓటిపి ఉపయోగించి ఈకెవైసి పూర్తి చేసుకోవచ్చు.రైతులు తప్పనిసరిగా గడువు తేదీ లోపల ఈకెవైసి పూర్తి చేసుకోవాలి.గడువు తరువాత పోర్టల్ ముగుస్తుందని మండల వ్యవసాయాదికారి ధనలక్ష్మి పేర్కొన్నారు.


13వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని బిఎన్ కండ్రిగ అగ్రికల్చర్ అధికారి భారతి అన్నారు.

గిరిజన బాధితులకు చెక్కులు పంపిణీ

వరదయ్యపాళెం : బిజిఆర్ గిరిజన కాలనీకి చెందిన చిన్నబ్బ ఇటీవల మతి చెందడంతో వైఎస్సార్ బీమా కింద తొలి విడతగా మంజూరైన 10వేలు ఆర్థికసాయాన్ని బుధవారం సర్పంచ్ జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన నగదును ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందని సచివాలయం సంక్షేమ అధికారి గోపికష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బొప్పన తిలక్ బాబు, వాలంటీర్ తనుజ్ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై...

19 నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్ పిడిసిఎల్) 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక అవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19వతేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి(ఎపిఇఆర్ సి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆన్ లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఎపిఎసిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఇపిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈనెల 19, 20, 21వతేదీల్లో మూడు రోజులపాటు ఎపిఇఆర్ సి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆన్ లైన్ విధానంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి. రాజగోపాల్ రెడ్డిలు పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ, ఎపిఎస్ పిడిసిఎల్, ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ అధికారులు కూడా పాల్గొంటారన్నారు. సంస్థ పరిధిలోని చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల్లోని అభ్యంతరదారులు తమకు సమీపంలోని ఎపిఎస్ పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి గానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ ఆయా తేదీల్లో జరిగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోవిడ్-19 నిబంధనలను అనుసరించి పాల్గొని టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు/అభ్యంతరాలు/అభిప్రాయాలను తెలియజేయ వచ్చన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ద్వారా అభిప్రాయాలను తెలియజేసేందుకు వీలుగా ముందుగా తమ పేర్లను నమోదు చేసుకున్న అభ్యంతరదారుల అభిప్రాయాలను విన్న తర్వాత, విద్యుత్ నియంత్రణా మండలి అనుమతితో తమ పేర్లను నమోదు చేసుకోని వినియోగదారుల అభిప్రాయాలను వినడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంట ల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వినియోగదారులు వీక్షించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



పారిశుధ్య కార్మికురాలిపై అత్యాచారం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చిత్తూరు జిల్లాలో ఘోరం జరిగింది. వివాహితను నెల రోజుల పాటు రెండు చోట్ల నిర్బంధించి ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం బలిజపల్లికి చెందిన ఓ వివాహిత తిరుపతిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నారు. బలిజపల్లికి చెందిన వ్యక్తి గత ఏడాది నవంబర్ 17న వివాహిత పనిచేస్తున్న పాఠశాలకు వెళ్లాడు. తనతో పాటు వస్తే బ్యాంక్ లోన్ ఇప్పిస్తానని బలవంతం చేశాడు. ఆమె నిరాకరించింది. ఇంకా ప్రతిఘటించడంతో పాఠశాల ఆవరణలో బెదిరించి కొట్టి బలవంతంగా ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకెళ్లి.. గదిలో బంధించాడు. ఐదు రోజులు పాటు నరకం చూపించాడు. నెల పాటు పాకాల మండలం, దామల చెరువులోనూ నిర్బంధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై ఆమెను స్వగ్రామంలో విడిచిపెట్టాడు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన బాధితురాలు ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందినా.. పోలీసులు పట్టించుకోక పోవడంతో దళిత సంఘాలు మండిపడుతున్నాయి.

మత్స్యకారులకు అండగా ఉంటా : ఎంపీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తీర ప్రాంత మత్స్యకారులకు అండగా ఉంటానని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి తెలిపారు. బుధవారం తిరుపతి జిల్లా వాకాడు మండలానికి చెందిన పలువురు మత్స్యకారులు తిరుపతి ఎంపీ గురుమూర్తిని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎన్నో సంవత్సరాలుగా కాగితాలకే పరిమితమైన పులికాట్ ముఖద్వారం పూడికతీత గూర్చి పార్లమెంటు దష్టికి తీసుకెళ్లినందుకు తిరుపతి ఎంపీ గురుమూర్తిని దుశ్శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే తమిళనాడు మత్స్యకారులు పెద్ద బోట్లతో తమ ప్రాంతాలలో చేపలు పడుతూ అడ్డుకున్న ఆంధ్ర మత్స్యకారులపై దాడులు చేస్తూ తమ వలలను నాశనం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు.

నేడు శ్రీత్యాగరాజస్వామివారి 176వ ఆరాధనోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రముఖ వాగ్గేయకారుడైన కర్ణాటక సంగీత సామ్రాట్ శ్రీత్యాగరాజస్వామివారి 176వ ఆరాధనోత్సవం జనవరి 12వ తేదీ గురువారం తిరుపతిలోని ఎస్వీ సంగీత కళాశాలలో జరగనుంది. కళాశాలలోని ఓపెన్ ఆడిటోరియంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఘనరాగ పంచరత్న కతులు, ఉత్సవ సంప్రదాయ, దివ్యనామ సంకీర్తనలను తిరువయ్యార్ పద్ధతిలో బందగానం చేస్తారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు





తిరుపతి రవీంద్రభారతిలో...

ప్రజాశక్తి - యంత్రాంగం

సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బుధవారం జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలల్లో ముందస్తు పండుగ సంబరాలను జరుపుకున్నారు. బోగిమంటలు వేసి, గొబ్బి తట్టి, ముగ్గుల పోటీలను నిర్వహించి ఆనందదాయక వాతావరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కోలాహలంగా జరిపారు. పండుగ ప్రత్యేకతను కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. 'సంక్రాంతి' వచ్చిందే తుమ్మెద అంటూ సంక్రాంతి పాటలను పాడి విద్యార్థులు అలరించారు.

తిరుపతి టౌన్ : మారుతీనగర్‌లోని రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాల వంటకాలను ఏర్పాటు చేశారు. ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. కరస్పాండెంట్ రవీంద్రనాథ్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు.

చిన్నగొట్టిగల్లు: భాకారాపేట లో ఉన్న గీతాంజలి పాఠశాల లో సంక్రాంతి ముందస్తు వేడుకలను కరస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేసారు. సాంస్కతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ గిరిజకుమార్‌రెడ్డి మిఠాయిలను పంచిపెట్టారు.

పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని గోపాలకృష్ణాపురం గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమిత్రాదేవి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. భోగిమంటలు వేసి కలసికట్టుగా భోగిమంట చుట్టూ గొబ్బి పాటలు పాడారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ తెలుగువారు పెద్దపండుగగా సంక్రాంతి జరుపుకుంటారన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ : శ్రీనివాస తేజ హైస్కూల్లో కరస్పాండెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కె.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

రేణిగుంట : ఇన్ఫాంట్ జీసస్‌లో సంక్రాంతి సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫాదర్ సుసైనాథన్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ ఫాదర్ సైమన్, ప్రధానోపాధ్యాయులు డి.ఆల్ఫ్రెడ్ ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : విఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు, జాతీయ యువజన దినోత్సవం జరిగింది. డైరెక్టర్ బాలకృష్ణరాజు మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు పండుగల విశిష్టతను వ౦౦౦ద౦క౦





తిరుపతి సాయిసుధ స్కూల్లో...

తీసుకెళ్లాలన్నారు. పిల్లల భజన పాటలు అందరినీ అలరించాయి. డూడూ బసవన్న వేషధారణ ఆకట్టుకుంది. కరస్పాండెంట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు శాంతకుమార్ పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): బైరాగిపట్టెడ మహాత్మా గాంధీ నగరపాలక ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మునిసిపల్ రెవెన్యూ అధికారి వర్మ, మండల విద్యాధికారి ప్రభాకర్ రాజు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు హేమాద్రి బాబు, ఉపాధ్యాయులు బండి మధుసూదన్ రెడ్డి, మురుగన్, రవికుమార్, ముని శారద, పుష్పలత పాల్గొన్నారు.

క్యాంపస్ : తుమ్మలగుంట నలందనగర్‌లోని శ్రీ సాయిసుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జయంతి, వనిత, భువనేశ్వరి, శిల్పా, శారద, శివమ్మ, కల్పన, ఛాయా కుమారి, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, పుష్ప, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. **బాలాయపల్లిలో...** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్-ఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 2010 నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఎంపిడిఒ వినీల్‌కుమార్ పాల్గొన్నారు.



నిజాయితీ చాటుకున్న ఉపాధ్యాయుడు

పుత్తూరు టౌన్ : మండలంలోని పరమేశ్వర మంగళం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు భాస్కర్ నిజాయితీని చాటుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న బస్సులో అతనికి పర్సు దొరికింది. అందులో పాన్‌కార్డు, మూడు ఏటీఎంలతో పాటు 3వేల నగదు ఉంది. పర్సులో ఉన్న ఆధారాలతో అతని చరవాణి నంబర్‌కు విషయం తెలియజేశారు. పర్సు పోగొట్టుకున్న ఒంగోలు నివాసి రాజేష్‌ను పుత్తూరుకు రమ్మని మెయిన్ పాఠశాల దగ్గర అందజేశారు. పోయిన పర్సును అందుకున్న రాజేష్ ఉపాధ్యాయుని నిజాయితీని అభినందించి ఆనందించారు.



సీనియర్ జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

పుత్తూరు టౌన్ : ఆరేటమ్మ ఆలయ సమీపంలో గల టీవీ9 జర్నలిస్ట్ సుమంత్ తండ్రి సుబ్రహ్మణ్యం (91) అకాల మరణం చెందారు. బుధవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్‌కె రోజా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్ డి.శంకర్, డి.జయప్రకాష్ ఉన్నారు.

వైసీపీకి ఓటమి భయం: సుగుణమ్మ

తిరుపతి టౌన్ : వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓటమి తెలుగుదేశం అధికారంలో రావడం తథ్యమని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎం సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి 8, 9, 7, 6, 5వ డివిజన్ లలో నిర్వహించారు. చినబాబు, మహేష్, శ్రీధర్‌వర్మ, పులిగోరు మురళీక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



'గురుకులం'లో సామూహిక పుట్టినరోజులు

గూడూరు రూరల్ : శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ మెంబర్ రొటేరియన్ డాక్టర్ శ్యాంసుందరరావు అలియాస్ మయూరి శ్యాం యాదవ్ మినీ గురుకులంలో ప్రతినెలా జరిగే సామూహిక జన్మదినాలు బుధవారం జరిగాయి. పది మంది విద్యార్థినుల చేత డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. హెడ్‌మాస్టర్ ప్రియాతి మేరి, దాత మయూరి శాం యాదవ్ పాల్గొన్నారు.



చెవిరెడ్డి సంక్రాంతి కానుక పంపిణీ

తిరుచానూరు : పంచాయతీ లో చెవిరెడ్డి సంక్రాంతి కానుకకు విశేష స్పందన లభించింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు ఎంపిపి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా గడప గడపకు సంక్రాంతి కానుక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలందిరికి కానుకను అందించారు. ఈ సంక్రాంతికి చెవిరెడ్డి కానుక ద్వారా ప్రజల్లో నూతన ఉత్సహం వచ్చిందని సర్పంచ్ రామచంద్రరెడ్డి అన్నారు. ఎంపిపి మోహిత్ రెడ్డి, సర్పంచ్ రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కే రాధాకష్ణ మాట్లాడుతూ ఏ.ఎన్.ఎం లతో పాటూ సమానంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత కలిగిన ఆశాలను 2వ తరగతి ఏ.ఎన్.ఎం ప్రమోషన్ ఇవ్వాలని, కరోనా టైంలో చనిపోయిన ఆశాల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా సి.హెచ్.శివకుమార్, అధ్యక్షులు హేమావతి, ప్రధాన కార్యదర్శి ఎ. చాముండేశ్వరి ఎన్నుకున్నారు.

అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ ఏపీ ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యా పకుల జిల్లా సంఘం (475) రూపొందించిన క్యాలెండరును బుధ వారం ఆఫీసర్స్ క్లబ్లో ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి. రవి, జిల్లా అధ్యక్షుడు రాజనాలతో కలిసి సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.సాయికిరణ్, జె.శ్రీనివాసులు రెడ్డి విడుదల చేశారు.రంజిత్ కుమార్, ఈశ్వరయ్య, సుధాకర్, తంబయ్య, సుగుణ, ఉమామహేశ్వరి, పాల్గొన్నారు.



'సురుటుపల్లి' ఆలయ దరఖాస్తులు పరిశీలన

ప్రజాశక్తి -సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిశీలన ప్రారంభమయ్యింది. సురుటుపల్లి ఆలయ కార్యనిర్వణ అధికారి కోటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తు పరిశీలన కొనసాగుతోంది. ఆలయ ధర్మకర్తలు మండల నియామకంపై గత నెలలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో పలువురు ఆశావహులు దరఖాస్తు



చేసుకున్నారు. ధర్మకర్తల మండలికి 262 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఆలయ ఈవో కోటి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా తొలి రోజు బుధవారం దరఖాస్తు చేసుకున్నవారు ఐదు మంది హాజరయ్యారు. ముఖ్యంగా దరఖాస్తుదారులు వారి దరఖాస్తుల పరిశీలన నిమిత్తం నివాసం, బిసి, ఎస్సీ, ఎస్టి వర్గాలు కులం ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, అఫిడవిట్ తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంది. జనవరి 11,12,17,18 తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి అధిక సంఖ్యలో 262 దరఖాస్తులందడంతో నాలుగు రోజులు పాటు పరిశీలన జరపనున్నారు.

కౌన్సిల్ సమావేశంలో రెండు గ్రూపులు

ప్రజాశక్తి - వెంకటగిరి

నియోజకవర్గంలో రెండు గ్రూపుల ఆనవాయితీ కొనసాగుతోంది. బుధవారం జరిగిన కౌన్సిల్లోనూ బట్టబయలు కావడం గమనార్హం. ఆనం, నేదురుమల్లి గ్రూపులుగా సభ్యులు విడిపోయారు. మిగిలిన కౌన్సిలర్ల నిలదీతలు తట్టుకోలేక ఛైర్‌పర్సన్ హడావిడిగా అజెండాను ఆమోదించి, సమావేశాన్ని ముగించేయడం గమనార్హం.

బుధవారం మున్సిపల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. 42 అంశాలతో కూడిన అజెండాను సభ్యులకు వినిపించారు. అయితే ముందుగానే పథకం ప్రకారం ఓ గ్రూపు సభ్యులు సమావేశానికి డుమ్మా కొట్టారు. దీంతో మిగిలిన వారి నిలదీతలను తట్టుకోలేక ఛైర్‌పర్సన్ నక్కా భానుప్రియ సమావేశాన్ని హడావిడిగా ముగించారు. తమ సమస్యలను అజెండాలో ఎందుకు చేర్చలేదని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య నిలదీశారు. దాదాపు సమావేశం జరిగి మూడు నెలలు కావస్తున్నా సాధారణ సమావేశం జరపకపోవడం చట్టవిరుద్ధమని, కౌన్సిల్‌ను రద్దు చేయవచ్చని హెచ్చరించారు. 16వ వార్డు కౌన్సిలర్ దనియాల రాధ మాట్లాడుతూ తమ సమస్యలను వినకుండా అజెండా అంశాలను త్వరితగతిన చదివేయడం సరికాదన్నారు. ఇలాంటి హడావిడి సమావేశాలను నిర్వహించడం అవసరమా? అని ప్రశ్నించారు. ఎంఎల్‌ఎ ఆనం గ్రూప్, నేదురుమల్లి గ్రూపులుగా విడిపోయి సమస్యలను చర్చించకుండా తమలాంటి ప్రశ్నించే కౌన్సిలర్ల నోరు నొక్కేస్తున్నారు. ఈ సమావేశాలు ఇలాగే కొనసాగితే రాబోవు ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు దోషిగా నిలబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

హడావిడిగా అజెండా ఆమోదం



ఉచిత క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చిన్నగొట్టుగల్లు

భాకరాపేట కూడలి నందు పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి ట్రస్ట్, కుంచ ప్రభావతమ్మ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరానికి విశేష స్పందన వచ్చింది.118 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీవెంకటేశ్వరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్, "టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటి, రొమ్ము ,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. స్థానికులకు ఉచితంగా బిపి,షుగర్, హెపటైటిస్ పరీక్షలను నిర్వహించారు. క్యాన్సర్ సమస్యలతో ఎవరైనా గ్రామీణ ప్రజలు బాధపడుతుంటే తిరుపతి నగరంలోని అలిపిరి జూ పార్క్ కు దగ్గరలో ఉన్న "స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్" నందు అతి తక్కువ ఫీజు తో ప్రముఖ



వైద్యులు చేత వైద్య సేవలు అందజేస్తున్నామని ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ రెడ్డి కుమారి తెలియజేశారు. అవగాహన సదస్సులో డా.భార్గవ్, స్టాఫ్ నర్స్ మెహతాజ్, టెక్నీషియన్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిలో తెల్ల దోమ నివారించాలి : ఎడిఎ భాస్కరయ్య

పుత్తూరు టౌన్ : కొబ్బరి చెట్టును ఆశించి తీవ్రంగా తీవ్రంగా నష్టపరుస్తున్న తెల్లదోమను నివారించాలని తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. పుత్తూరు మండలం తిమ్మరాజులు కండ్రిగ గ్రామంలో ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. ఎలాంటి పురుగుల మందులు స్ప్రే చేయాలో అవగాహన కల్పించారు. పురుగులు ఆశించిన మొక్కలకు వేపమందు నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా అదుపులో ఉంటుందన్నారు. అనంతరం బృందం గ్రామంలో మామిడి తోటలను పరిశీలించి సూచనలు ఇచ్చారు. రైతులు సుధాకర్ వర్మ, ఎఒలు వేణుగోపాలరావు, సుధ పాల్గొన్నారు.



జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ5 లక్షలివ్వాలి

గూడూరు రూరల్ : జగనన్న కాలనీల ఇంటి నిర్మాణానికి ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మూడు గంటలకు గూడూరు సిపిఐ కార్యాలయంలో గూడూరు నియోజకవర్గ సిపిఐ సమితి సమావేశం సివిఆర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న లక్షా 80వేలు సరిపోదని పేర్కొన్నారు.

జెసిబి సాయంతో చెట్ల పొదలు తొలగింపు



రేణిగుంట : విప్పమానుపట్టెడ పంచాయతీలోని గ్రామాలను జేసీబీ సహకారంతో సర్పంచి లక్ష్మీపతి చెట్ల పొదలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్‌ఆర్ పార్టీ మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి సూచనలు సలహాలతో గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామన్నారు. విప్పమాను పట్టేడు పంచాయతీని రాష్ట్రంలోని ఆదర్శ పంచాయతీగా తీర్చదిద్దడమే తమ లక్ష్యం అన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు కరకంబాడి విద్యార్థులు

ప్రజాశక్తి -రేణిగుంట

రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు జూనియర్ విభాగంలో(అండర్ 15) రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. జనవరి తొమ్మిదవ తేదీ తిరుపతి ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు జాహ్నవి, నందిని, పర్ణిక లను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రెడ్డయ్య ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు భాగ్యశేఖర్ రెడ్డి, ముత్యాల రెడ్డి, ఆమూరి సుబ్రహ్మణ్యం, రాధాకష్ణ, జహంగీర్, రవీంద్ర, మురళి గోపి, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం



తిరుపతి టౌన్ : దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని తిరుపతి జిల్లా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ. రీజినల్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వారి కమిటీ తిరుపతిజిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి ని కలిసి వారిచేతులు మీదుగా కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువైందని, ఇటువంటి ఘటనలలో మరణాలు, తీవ్రగాయాల బారినపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి కుటుంబమంతా రోడ్డున పడవలసి వస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు యన్. జి. ఓ లు విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు రాయల్, జగన్నాధం, బెల్లంకొండ సురేష్, రఘు, ఆర్కాట్ సాయి, రామారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అభయక్షేత్రంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-రేణిగుంట

ప్రముఖ సినీనటుడు బాలక్రిష్ణ నటించిన వీరసింహారెడ్డి చిత్రం విజయవంతం కావాలని కోరుతూ చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం గానుగచింతకు చెందిన టి.నాగభూషణం, టి.శివకుమార్, టి.బాలక్రిష్ణ ఆధ్వర్యంలో రేణిగుంటలోని అభయ క్షేత్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలక్రిష్ణ నటించిన చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, ఆయన అభిమానులుగా వీరసింహారెడ్డి చిత్రం కూడా ప్రేక్షకాదరణ పొందాలని కోరుతున్నామన్నారు.



బౌన్స్ ఫిట్నెస్ సెంటర్‌లో టెక్నికల్ సెమినార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని బౌన్స్ ఫిట్నెస్ సెంటర్‌లో జెన్ షిటోరియా కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ సెమినార్‌ను నిర్వహించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర, తెలంగాణ చీఫ్ కె. ప్రతాప్ సెన్సి, చిత్తూరు జిల్లా చీఫ్ కె.ఎస్. ముషఫా సెన్సి 30 మంది పిల్లలకు ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్లను ప్రదానం చేశారని అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు సురేష్, ఇర్ఫాన్, ఉదయ్ పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

కోట : శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల దాతృత్వంలో మల్లాం గ్రామస్తులు సమ్మన సుబ్రమణ్యం కుమార్తె సుస్మితకు రూ.10వేల చెక్కువను అందజేశారు. నెల్లూరులోని శ్రీ పద్మావతి నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్‌లో సీటు రావడంతో ఈ చెక్కువను అందజేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. అలాగే సూరిశెట్టిపాళెం వాస్తవ్యులు సుమన్‌కు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో అడ్మిట్ అవడంతో ఐదువేల రూపాయల చెక్కును అందజేశారు.



నిరుపేదలకు ఫలసరుకులు పంపిణీ

గూడూరు రూరల్: గూడూరు పట్టణ లోని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బుదవారం రోటరీ భవనం లో అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ హెల్పెజీ కార్యక్రమం జరిగింది. 35 మంది నిరుపేద వద్ధులకు ప్రతినెల ఇచ్చే ఫలసరుకులతో పాటు సంక్రాంతి సందర్భంగా దోడ్ల రుక్మిణమ్మ సౌజన్యం తో లబ్ధిదారులు అందరికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. రోటేరియన్ యం. దయాకర్ రెడ్డి, రోటేరియన్ బి.శ్యామసుందర రావు (మయూరి శ్యామ్) దాతత్వం తో అందరికి పండుగ స్వీట్స్, కార బూంది, మిక్చరు అందజేశారు. ఈ సందర్భముగా అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి మాట్లాడుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు,

వైకాపా ప్రభుత్వంపై కొందరు కక్షగట్టారు : మల్లాది

ప్రజాశక్తి -తిరుమల

వీలైనంత త్వరగా విశాఖలో పరిపాలన మొదలు పెడతామని, వికేంద్రీకరణ ద్వారా మూడు ప్రాంతాలు అభివద్ధి చెందాలని ప్రజల ఆకాంక్ష మేరకు మూడు అంచెల విధానం తీసుకొని రావడం జరిగిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. బుధవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామ సచివాలయం,జిల్లాల పునర్ వ్యవస్థీకరణ,ప్రాంతాల వికేంద్రీకరణ తో ప్రజలకు ప్రభుత్వం అందుబాటులోకి రావడానికి ఇలాంటి విధానం అనుసరించామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాము పరిపాలన వికేంద్రీకరణతో పాటు సంక్షేమ పథకాల అభివద్ధితో ముందుకు పోతామని స్పష్టం చేశారు.

హిందూ ధర్మానికి వ్యతిరేకంగా టిటిడి విధానాలు : పయ్యావుల

ప్రజాశక్తి - తిరుమల

సామాన్య భక్తులను శ్రీవారికి దూరం చేసే నిర్ణయాలు టిటిడి మానుకోవాలని, టిక్కెట్టు ఉన్న భక్తులకే వైకుంఠద్వార దర్శనం కల్పించడం మంచి పద్ధతి కాదని తెదేపా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు.బుధవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సాధ్యమైనంత ఎక్కువమందికి స్వామివారి దర్శనం కల్పించాలని టీటీడీని కోరారు. సామన్యభక్తుల దర్శన విధానంలో పరిమితులతో కూడిన ఆంక్షలు విధించవద్దన్నారు. సామాన్యభక్తులు పొందే సాధారణ గదులు అద్దెలను 150 నుంచి 1700 కు పెంచడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.



అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

పుత్తూరు టౌన్ : అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్. జిల్లా నాయకులు సిఐటియు నాయకులు ఆర్ వెంకటేష్ ఆధ్వర్యంతో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

పురోహితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కోట

కోట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా అర్చకులు, పురోహితులకు శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ కోటలోని శ్రీ విజయలక్ష్మి క్లాత్ ప్యాలెస్ అధినేత జంగిట రాంబాబు దాతత్వంతో దుప్పట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శతాధిక ప్రతిష్ఠాపనాచార్యులు వాకాణి కష్ణ ప్రసాదాచార్యులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో మందికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు.